# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 09.02.2025 | 24 క్యారెట్లు 87,645.00 | కిలో వెండి 99,784.00 | 34 ℃ | సంపుటి:3 | సంచిక:110

www.vishalabharati.com




## విలాసాల్లో తగ్గేదేలే...

- భారీగా పెరిగిన లగ్జరీ ఇండ్ల అమ్మకాలు
- దేశంలోని ఏడు మెట్రో నగరాల్లో హైదరాబాద్‌కు మూడో స్థానం
- సిటీ తర్వాతే బెంగుళూరు, పుణే నగరాలు
- సిటీ కేంద్రంగా ఒక్క ఏడాదిలో రూ. 10వేల కోట్ల లగ్జరీ ఇండ్ల అమ్మకాలు
- సీఆర్‌ఈ మ్యాట్రిక్స్ నివేదికలో వెల్లడి

..మిగతా 3 లో

# ఆప్‌ను ఊడ్చేసిన బీజేపీ

- 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కమల వికాసం
- 70 సీట్లలో 48 సీట్లు కైవసం
- 22 స్థానాలకే పరిమితమైన ఆప్
- కేజ్రీవాల్ సహా ఆప్ కీలక నేతల ఓటమి
- జీరోతో హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్
- బీజేపీ, ఆప్ మధ్య ఓట్ల తేడా 2 శాతం



ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ- బీజేపీ ఘన విజయం సాధించింది. వరుసగా మూడుసార్లు గెలిచిన ఆప్‌ను గద్దె దించి 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయజెండా ఎగురవేసింది. 70 అసెంబ్లీ నియోజకవర్గాలున్న ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటింది. మొత్తం 48 సీట్లను సాధించింది. బీజేపీ దెబ్బకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఆప్ కంచుకోటలను బీజేపీ అభ్యర్థులు బద్దలుకొట్టారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గత ఎన్నికల్లో 62 సీట్లు గెలిచిన ఆప్ ఈసారి ప్రభావం చూపలేకపోయింది. 22 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఈసారీ ఖాతా తెరవలేదు. వరుసగా మూడోసారి జీరోతో హ్యాట్రిక్ కొట్టింది. సుదీర్ఘ కాలం పాటు దేశ రాజధానిలో అధికారం లేకుండా ఉన్న బీజేపీ ఈ సారి ఎలాగైనా గెలవాల్సిందేనని పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. ఏ ఒక్క అవకాశాన్నీ వదులు కోలేదు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచార వ్యూహాల వరకు బీజేపీ అధిష్ఠానం పక్కాగా పర్యవేక్షించింది. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ సాహిబ్ సింగ్ అభ్యర్థిత్వం కూడా బీజేపీ ఆచితూచి ప్రకటించింది.

**బీజేపీ, ఆప్ మధ్య ఓట్ల తేడా 2 శాతమే**

ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది ఓట్ల చీలిక. కాంగ్రెస్ పార్టీ విడిగా పోటీ చేయడంతో ఆ పార్టీకి ఆరున్నర శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీ,ఆప్ మధ్య ఓట్ల శాతం.. రెండు శాతం కంటే తక్కువ ఉంది. అదే కాంగ్రెస్ పార్టీని ఆమ్ ఆద్మీ కలుపుకుని ఉంటే.. గెలుపు ఈజీగా దక్కేది. కానీ కేజ్రీవాల్ కాంగ్రెస్ ను దూరం చేసుకున్నారు. అంటే విజయాన్ని దూరం చేసుకున్నారని అనుకోవచ్చు. ఢిల్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీకి వచ్చిన ఓట్లు 46 శాతం. ఆమ్ ఆద్మీ పార్టీకి వచ్చిన ఓట్లు 44 శాతం . అంటే రెండు పార్టీల మధ్య తేడా రెండు శాతం మాత్రమే. కాంగ్రెస్ పార్టీకి ఏడు శాతం వరకూ ఓట్లు వచ్చాయి. ఢిల్లీ ఎన్నికలకు ముందు వరకూ కాంగ్రెస్ తో ఆప్ కలసి పని చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ కలసి రాలేదు. ఆ స్నేహాన్ని కొనసాగించి ఉంటే.. ఓట్ల బదిలీ జరిగి ఉండేది. కేజ్రీవాల్, సిసోడియా వంటి వాళ్లు స్వల్ప తేడాతో ఓడిపోయారు. వారైనా ఓటమి నుంచి బయటపడి ఉండేవారు. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా రాలేదు. ఈ సారి కూడా రాలేదు. కానీ ఈ సారి నాలుగు శాతం ఓట్లు పెరిగాయి. అదే ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి

..మిగతా 2 లో

# తెలంగాణలోనూ అధికారం మాదే

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్‌చేస్తాం

- మేధావి వర్గం, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలి
- శాసనసభలో ప్రజల సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే
- ఢిల్లీ ప్రజలు ప్రజాస్వామ్య పాలన కోరుకున్నారు
- అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యావ్యవస్థ బందీ
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇవాళ (శనివారం) కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

..మిగతా 2 లో

## కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి

- 30 నెలల్లో మీరాలం చెరువుపై బ్రిడ్జి
- అత్యంత ప్రముఖ ప్రాంతంగాతీర్చిదిద్దాలి
- పురపాలక శాఖ, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం సమీక్ష

..మిగతా 2 లో

## కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదు

- అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో రాహుల్ విఫలం
- ఒక్క ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- ఢిల్లీ ఫలితాలు తెలంగాణలో రిపీట్ అవుతాయి
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

2 లో

## స్థానిక ఎన్నికలకు రెడీ..

### మూడు విడతలుగా జరిపేందుకు ప్లాన్



- మార్చి మొదటి వారంలో మొదలు
- ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఈసీ
- అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు
- 10వ తేదీలోపు రిటర్నింగ్ అధికారుల ఎంపిక
- రేపు బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- ఆ వెంటనే బీసీ, ఇతర రిజర్వేషన్లు ఖరారు
- ఇప్పటికే నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మంతనాలు
- కులగణన, రుణమాఫీ, రైతు భరోసా కలిసొస్తాయని ఆశాభావం

2 లో

## 'మీసేవ'లో రేషన్‌కార్డు దరఖాస్తులు అబద్ధం

- ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు
- ప్రజాపాలన దరఖాస్తులనే ఆన్‌లైన్ చేస్తున్నాం
- కీలక ప్రకటన చేసిన పౌరసరఫరాల శాఖ
- కొత్త కార్డులకు ఈసీ బ్రేక్ అంటూ నెట్టింట వార్తలు
- అవన్నీ అవాస్తవమని కొట్టిపారేసిన ఈసీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మీసేవ ద్వారా రేషన్‌కార్డుల దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ స్పష్టత ఇచ్చింది. రేషన్‌కార్డులకు మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించట్లేదని చెప్పింది. మీసేవ ద్వారా దరఖాస్తులపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని తేల్చి చెప్పింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను

..మిగతా 2 లో



## మాకు రావాల్సిన నిధులు ఇప్పించండి

- వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులివ్వాలి
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

2 లో

## బీసీలకు అణచివేసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

- అందుకే కులగణనను వ్యతిరేకిస్తున్నారు
- బీసీ సంఘాల సూచనలపై సీఎంతో చర్చిస్తాం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాజకీయ లబ్ధికోసమే బీసీలను అణచివేసేందుకు భాజపా, భారాస పార్టీలు కులగణన చేయలేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం పారదర్శకంగా పనిచేస్తోన్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడానికి ఎలాంటి దాపరికాలు లేకుండా, సలహాలు, సూచనలు ఎవరు ఇచ్చినా

..మిగతా 2 లో



## కేసీఆర్‌ను కలిశారు.. ఓడారు..!

- సోషల్ మీడియాలో విమర్శల వెల్లువ
- కాంగ్రెస్-బీఆర్ఎస్ పరస్పర విమర్శలు
- కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు వచ్చిందన్న కేటీఆర్
- అంతా రేవంత్ మహిమ అంటూ విమర్శలు
- కేసీఆర్ కుటుంబం వల్లే ఆప్ దారుణంగా ఓడిపోయింది
- కాంగ్రెస్ శ్రేణుల తీవ్ర విమర్శలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వారంతా ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని అభినందిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైరికల్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ వైరల్ కావడంతో కాంగ్రెస్ నేతలు, నెటిజన్లు తీవ్ర స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే కేసీఆర్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలవడం వల్లే ఓడిపోయారని ట్వీట్స్ చేస్తున్నారు.'మనం చెయ్యి కలిపితే

..మిగతా 4 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
09.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మీరాలం చెరువుపై సుమారు రెండున్నర కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు మూడు ప్రతిపాదనలు సమర్పించారు. వాటికి పలు మార్పులు, చేర్పులు సూచించిన రేవంత్ రెడ్డి రెండు రోజుల్లో పూర్తి సమాచారంతో రావాలని అధికారులను ఆదేశించారు. మీరాలం బ్రిడ్జిని హైదరాబాద్‌లో అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్‌లో రోడ్ల వెడల్పుపై కూడా పలు సూచనలు ఇచ్చారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, మూసి నదీ అభివృద్ధి సంస్థ జేఎండీ గౌతమి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆప్‌ను ఊడ్చేసిన బీజేపీ

తరువాయి భాగం

ప్రధాన కారణం అయింది. హర్యానాలో కాంగ్రెస్ కూడా అదే తప్పు చేసింది. అక్కడ ఆమ్ ఆద్మీని కలుపుకుని ఉంటే ఎంతో కొంత మేలు జరిగి ఉండేది. కానీ చేయలేదు. ఢిల్లీలో ఆప్ అదే తప్పు చేసింది. నిండా మునిగిపోయింది.

**బీజేపీకి అనుకూలించిన అంశాలు..**

ఢిల్లీ లిక్కర్ స్కామ్, గాలి కాలుష్యం, వరదలు, యమునా నది కాలుష్యం అంశాలపై ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. అవినీతి వ్యతిరేక పునాదులపై నిర్మితమైన ఆప్‌పై అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో బీజేపీ పెద్దల వ్యూహాలు ఫలించాయి. తాము అమలు చేస్తున్న ఉచిత పథకాలే ప్రధాన అస్త్రంగా ఆప్ ఎన్నికల బరిలోకి దిగింది. మిగతా సమస్యలపై తూతూమంత్రంగానే హామీలు గుప్పించింది. అయితే గతే రెండు పర్యాయాలుగా ఉన్న ప్రభుత్వం వ్యతిరేకతకు తోడు బీజేపీ కూడా ఈ ఎన్నికల్లో ఆప్‌నకు పోటీగా ఉచితాలు ప్రకటించింది. ఇది వరకే అమలులో ఉన్న పథకాలను తొలగించమని, అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థగతంగా పక్క ప్రణాళిక రూపొందించుకుంది బీజేపీ. అగ్రనేతలను ఇంఛార్జులుగా నియమించింది. ఢిల్లీ ప్రజలు క్షేత్ర స్థాయిలో అనుభవిస్తున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసింది. స్థానిక సంక్షేమ సంఘాల స్థాయిల్లో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సమస్యలకు ప్రజలకు అవగాహన కల్పించింది. తమకు ఓటు వేస్తారనుకున్న ఏ ఒక్క ఓటరు మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంది. సొంతూర్లకు వెళ్లినవారిని ఫోన్లు చేసి మరీ రప్పించే ప్రయత్నం చేసింది బీజేపీ. దీనికి తోడు ఎప్పటిలాగే ఈ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీ హవా బీజేపీకి అనుకూలించింది. మధ్యతరగతి ప్రజలపై బీజేపీ ప్రధానంగా దృష్టిసారించింది. ఆఖరి నిమిషంలో వారికి ఉపశమనం కలిగించేలా రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం కూడా బీజేపీకి ప్లస్ అయింది. కాలుష్యంతో పాటు ఢిల్లీ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సమస్యలు రోడ్లు, సీవరేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం. ఈ పరిస్థితికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుపడడమే కారణం అని ఆప్ ఆరోపించింది. అయితే, రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ ఉంటే పనులు సులువుగా జరుగుతాయనే భావన ఢిల్లీ ప్రజల్లో కలగడం బీజేపీకి అనుకూలించింది. ఇలాంటి సమస్యలను ఆప్ నుంచి బయటకు వచ్చి స్వాతీ మల్లివాల్ వంటి వారు కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఆప్ పాలనలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ఎండగట్టారు.

# స్థానిక ఎన్నికలకు రెడీ..

- మూడు విడతలుగా జరిపేందుకు ప్లాన్
- మార్చి మొదటి వారంలో మొదలు
- ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఈసీ
- అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు
- 10వ తేదీలోపు రిటర్నింగ్ అధికారుల ఎంపిక
- రేపు బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- ఆ వెంటనే బీసీ, ఇతర రిజర్వేషన్లు ఖరారు
- ఇప్పటికే నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మంతనాలు
- కులగణన, రుణమాఫీ, రైతు భరోసా కలిసొస్తాయని ఆశాభావం




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న స్థానిక సంస్థల ఎన్నికలు వీలయినంత తొందరగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే తర్వాయి ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం కూడా సంకేతాలిచ్చింది. అందులో భాగంగా జిల్లాకు పదిమంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. వారికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల సంస్థలో ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. మరోవైపు మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10లోపు ఎంపిక చేయాలని ఎన్నికల సంఘం ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. అలాగే ఎంపిక చేసిన అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించింది. అలాగే పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఫిబ్రవరి 15 లోపు శిక్షణ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. ఈ నెల 10న బీసీ రిజర్వేషన్ల పై డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇవ్వనుంది. ఆ వెంటనే బీసీ, ఇతర రిజర్వేషన్ల ఖరారు చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేలా కసరత్తు జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఒకే విడతలో మండల, జిల్లా పరిషత్ పోలింగ్ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రెండు విడతల్లో పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అన్ని సజావుగా సాగితే పరీక్షలు పరిగణలోకి తీసుకొని మార్చి 17, 18 లోగా ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరి 15 లోగా అవసరమైన అధికారులకు శిక్షణ పూర్తి చేసి మార్చిలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. మార్చి 3, 7, 10 తేదీల్లో ఎన్నికలు పూర్తిచేసి 17, 18 తేదీల్లో ఫలితాలు ఇవ్వాలని ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఇప్పటికే 570 జెడ్పీటీసీ, 5817 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా వెల్లడికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. పోలింగ్ స్టేషన్ల తుది జాబితా 15న విడుదల కానుంది. ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే నోటిఫికేషన్ ఇవ్వడానికి ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీసీ కుల గణన పూర్తి చేశామని అది ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేస్తోందని భావిస్తోంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ కేంద్రంగా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా పార్టీ కేంద్ర నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటికే మంతనాలు జరిపిన రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనతో పాటు రుణమాఫీ. రైతు భరోసా వంటి కార్యక్రమాలు తమ ప్రభుత్వానికి సానుకూల ఫలితాలనిస్తాయని రేవంత్ భావిస్తున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని వాదిస్తున్నాయి.

## తెలంగాణలోనూ అధికారం మాదే

తరువాయి భాగం

ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

**అర్బన్ నక్సల్స్‌చేతిలో విద్యావ్యవస్థ బందీ..**

అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యావ్యవస్థ బందీ అయిందని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులకు తుపాకులు ఇచ్చి కొండపల్లి సీతారామయ్య, చంద్ర పుల్లారెడ్డిని తయారు చేయాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను అంబేద్కర్, పటేల్, ఛత్రపతిలా తీర్చిదిద్దేందుకే న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తెచ్చామన్నారు. గన్నుల రాజ్యం కావాలా.. పెన్నుల రాజ్యం కావాలా అని బండి సంజయ్ ప్రశ్నించారు. నిరుద్యోగులకు నాలుగు వేల భృతి ఇస్తామన్న కాంగ్రెస్ ఇచ్చిందా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉద్యోగులు ఎదురుచూస్తున్న పీఆర్సీని నెలలో ఇస్తామన్న కాంగ్రెస్...ఇచ్చిందా అని నిలదీశారు. ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామన్న కాంగ్రెస్.. ఇచ్చిందేందో చెప్పాలన్నారు. రెండు వేల ఐదు వందల పెన్షన్ ఇస్తామన్న కాంగ్రెస్.. ఇచ్చింది గుండు సున్నానే అని విమర్శిమంచారు. నాలుగు వేల ఆసరా పెన్షన్ ఇస్తామన్నారని, అది ఏమైందని ప్రశ్నించారు. రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇచ్చింది కూడా సున్నానే అని ఎద్దేవా చేశారు. ఇప్పుడిక రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే సమయం వచ్చేసిందన్నారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ఇచ్చేది కూడా గుండు సున్నానే అని బండి సంజయ్ జోస్యం చెప్పారు.


## 'మీసేవ'లో రేషన్‌కార్డు దరఖాస్తులు అబద్ధం

తరువాయి భాగం

ఆన్‌లైన్ చేయిస్తున్నామని వెల్లడించింది. దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని మీసేవను కోరామంది. మార్పులు, చేర్పులకు మీసేవ ద్వారా దరఖాస్తులు అందుతున్నాయని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

ఇవాళ ఉదయం నుంచి ప్రజలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసేందుకు ప్రయత్నించగా, అక్కడ దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గందరగోళం తలెత్తింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల కమిషన్ నిలిపివేసిందని ప్రచారం జోరుగా సాగింది. కానీ ఎన్నికల కమిషన్ నిలిపివేయలేదని, పౌరసరఫరాల శాఖ కానీ మీసేవ కానీ తమను సంప్రదించలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని పౌరసరఫరాల శాఖ తెలిపింది. మార్పులు, చేర్పుల కోసం మీ సేవ ద్వారా ఇప్పటికే దరఖాస్తులు అందుతున్నాయని చౌహాన్ తెలిపారు.

ఇదిలా ఉండగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్ వేసిందని వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని పలు వెబ్‌సైట్‌లు ప్రముఖంగా వెలువరించాయి. అయితే దీనిపై ఈసీ క్లారిటీ ఇచ్చింది. రేషన్ కార్డుల దరఖాస్తులు ఆపాలని ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ స్పష్టం చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా వాటిని తక్షణమే నిలిపివేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని వస్తున్న వార్తలు అవాస్తమని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది.



## మాకు రావాల్సిన నిధులు ఇప్పించండి

- వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులివ్వాలి
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి
- రూ.408 కోట్లు విడుదల చేయాలని వినతి
- ఏపీ నుంచి రావాల్సిన నిధులపైనా చర్చ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది.

వివిధ కార్పొరేషన్ల రుణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 201415 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయంపై ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం.. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ ప్రజలు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. ఢిల్లీ ఎన్నికల్లో మూడుసార్లు గెలిచిన కేజ్రీవాల్.. ఆ పార్టీ నేతలు బాగుపడ్డారు గాని, ప్రజలు మాత్రం బాగుపడలేదని అన్నారు. తీవ్రమయిన కాలుష్యంలో దేశ రాజధాని కొట్టుమిట్టాడుతోందని.. ఇందుకోసం ఆప్ ఏమీ చేయలేదని మండిపడ్డారు. లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిపోయి.. ఆప్ నాయకుల బాగోతం బట్టబయలు అయిందని.. వారిని ఇక ఎన్నడూ ప్రజలు నమ్మరని అన్నారు. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే.. ఆ పార్టీకి భవిష్యత్తు అనేది లేదని, రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో విఫలం అయ్యారని మండిపడ్డారు. తెలంగాణలో ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, త్వరలోనే ఢిల్లీ ఫలితాలు తెలంగాణలో రిపీట్ కానున్నాయని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## బీసీలకు అణచివేసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

తరువాయి భాగం

స్వీకరిస్తామన్నారు. బీసీ సంఘాల నేతలు, మేధావులతో మంత్రి పొన్నం సమావేశమై... కులగణనపై అనుమానాలను నివృత్తి చేశారు. గతేడాది ఫిబ్రవరిలో కేబినెట్ నిర్ణయించినప్పటికీ... పార్లమెంటు ఎన్నికల వల్ల కొంత ఆలస్యమైందని వెల్లడించారు. సర్వే కోసం రూ.160 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, హైదరాబాద్ లాంటి నగరాల్లో కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే సజావుగా జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశంలోనే మొదటిసారిగా కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించినట్లు వివరించారు. రాజకీయ రిజర్వేషన్లు, బీసీ సాధికారత, బీసీ డిక్లరేషన్ అమలుపై బీసీ సంఘాల నుంచి సూచనలు స్వీకరించిన మంత్రి.. వాటిపై సీఎంతో చర్చించనున్నట్లు హామీ ఇచ్చారు. సమావేశంలోఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు మధుయాష్కి, అంజన్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.



| | |
|---|---|
| ముంబై | : 928 |
| ఢిల్లీ | : 795 |
| హైదరాబాద్ | : 689 |
| బెంగళూరు | : 77 |
| చెన్నై | : 41 |
| పుణే | : 25 |
| కోల్‌కతా | : 25 |

మెట్రో నగరాల్లో అమ్ముడైన యూనిట్లు...

# విలాసాల్లో తగ్గేదేలే...

## భారీగా పెరిగిన లగ్జరీ ఇండ్ల అమ్మకాలు

మెట్రో నగరాల్లో లగ్జరీ హోమ్స్ ఎవర్ గ్రీన్ ప్రాజెక్టులుగా నిలుస్తున్నాయి. కాలానుగుణంగా మారుతున్న అభిరుచులకు అనుగుణంగా సువిశాలమైన ఇండ్లకు కొనుగోలుదారులు ప్రాధాన్యతనిస్తున్నారు. ముఖ్యంగా కరోనా తర్వాత లగ్జరీ ఇండ్ల ట్రెండ్ అన్ని మెట్రో నగరాల్లో ఎక్కువైందనీ చెప్పాలి. ఇక అప్పటి నుంచి లగ్జరీ ప్రాజెక్టుల నిర్మాణంలో హైదరాబాద్ దూసుకుపోతూనే ఉంది. సంపన్న వర్గాలు కూడా ఈ తరహా ప్రాజెక్టులను కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. హెచ్‌ఎన్‌ఐ వర్గాలకు అనువైన లగ్జరీ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తూనే ఉన్నాయి. అత్యధిక ఆదాయ వనరులు, బడా వ్యాపారవేత్తలు, విదేశీయులతో, ప్రవాసీయులు హై ఎండ్ విలాసవంతమైన గృహాలను కొనుగోలు చేసే జాబితాలో ఉన్నారు. దీంతో బిల్డర్లు కూడా ఈ తరహా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత చూపుతున్నారు. ఇలా శివారులోని కోకాపేట్, తెల్లాపూర్, నార్సింగి, మంచిరేవుల వంటి ప్రాంతాలతోపాటు, నగరంలోని జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో ఉండే భారీ విస్తీర్ణంలో ఉండే బడా బంగ్లాలకు వేదికగా నిలుస్తున్నాయి. వీటిని కొనుగోలు చేసే వారికి అనుగుణంగా ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతూనే ఉంది. అయితే లగ్జరీ భవనాల ట్రెండ్ కరోనా కాలం తర్వాత హైదరాబాద్ కేంద్రం అనూహ్యంగా పెరిగిన విషయం తెలిసిందే. దీంతో సాధారణ డబుల్ బెడ్రూం ఇండ్ల తరహాలో లగ్జరీ, స్పేసియస్ ప్రాజెక్టులలో ఇండ్లను కొనుగోలు చేసే వారి గణనీయంగా పెరుగుతుండటం విశేషం.

### దేశంలోని ఏడు మెట్రో నగరాల్లో హైదరాబాద్‌కు మూడో స్థానం
### సిటీ తర్వాతే బెంగుళూరు, పుణే నగరాలు
### సిటీ కేంద్రంగా ఒక్క ఏడాదిలో రూ. 10వేల కోట్ల లగ్జరీ ఇండ్ల అమ్మకాలు
### సీఆర్ఈ మ్యాట్రిక్స్ నివేదికలో వెల్లడి





**విశాలభారతి, హైదరాబాద్ :**

కరోనా తర్వాత నుంచి నగరంలో విశాలమైన, విలాసవంతమైన గృహాలకు అనూహ్య స్పందన వస్తుంది. పెరుగుతున్న ఆదాయ, వ్యాపార అవకాశాలతో నగరంలో ఇండిపెండెంట్ లగ్జరీ ఇండ్లను కొనుగోలు చేసే సెగ్మెంట్ జనాలు మక్కువ చూపుతున్నారు. మార్కెట్‌తో సంబంధం లేకుండా లగ్జరీ ప్రాజెక్టుల విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి.

2024లో రూ.10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన లగ్జరీ హౌసింగ్ యూనిట్లను విక్రయించిన మెట్రో నగరాల జాబితాలో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. గత సంవత్సరం నగరంలో 689 యూనిట్లు అమ్ముడయ్యాయి, వీటి మొత్తం విలువ రూ.10,312 కోట్లుగా ఉంటుందనీ సీఆర్‌ఈ మ్యాట్రిక్ తాజాగా వెల్లడించిన నివేదికలో వెల్లడించింది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఏడు మెట్రో నగరాల్లో ముంబై మొదటి స్థానంలో నిలవగా, ఢిల్లీఎన్సీఆర్ రెండో స్థానంలో నిలిచింది. ముంబైలో ఈ ఏడాదిలో 928 యూనిట్లు అమ్ముడుపోగా, రూ. 20,231 కోట్ల విలువైన లగ్జరీ రెసిడెన్షియల్ మార్కెట్‌లో ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (MMR) అగ్రస్థానంలో ఉంది. ఢిల్లీనేషనల్ క్యాపిటల్ రీజియన్లో 795 యూనిట్లు అమ్ముడుపోగా రూ. 20,109 కోట్ల విలువై ఉందనీ పేర్కొంది. బెంగళూరులో రూ.1,388 కోట్ల విలువైన 77 లగ్జరీ యూనిట్ల అమ్మకాలు జరిగితే చెన్నైలో రూ.631 కోట్లు (41 యూనిట్లు), పూణేలో రూ.353 కోట్ల విలువైన 25 యూనిట్లు, కోల్‌కతాలో రూ.150 కోట్ల విలువైన 10 యూనిట్లు అమ్ముడయ్యాయని తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా రూ. 10 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న లగ్జరీ ఇళ్ల మొత్తం మార్కెట్ విలువ రూ. 53,000 కోట్లుగా అంచనా వేసింది..

గతేడాది కాలంగా దేశంలోని ప్రధానమైన ఏడు మెట్రో నగరాల్లో ఈ తరహా స్థిరాస్తుల అమ్మకాలు పెరుగుతూనే ఉన్నాయని ఇటీవల వెల్లడైన నివేదికలోనూ తేలింది. అమ్మక విలువ కూడా వార్షికంగా గతేడాది కంటే 17శాతం పెరిగిందనీ, ఆల్ట్రా లగ్జరీ గృహాలు అన్ని మెట్రో నగరాల్లో జోరుగా సాగుతున్నాయని ఆ నివేదిక పేర్కొంది. 2023లో సుమారు రూ. 4060 కోట్ల విలువైన 58 లగ్జరీ గృహాలను విక్రయించారు. అయితే 2024లో వీటి రూ. 6వేల కోట్ల పైమాటేనని తెలిసింది.

**రూ. 10 కోట్ల నుంచి మొదలు...**

ఏడు ప్రధాన మెట్రో నగరాల్లో హై ఎండ్ లగ్జరీ ప్రాజెక్టులకు ఉన్న డిమాండ్ పెరుగుతుంది. ఈ ధరల పెరుగుదల కూడా రూ. 10 కోట్ల నుంచి మొదలుకుని రూ. 100 కోట్లు పైబడి ఉన్నప్పటికీ సంపన్నులు ఈ తరహా ప్రాజెక్టులకు మొగ్గు చూపుతున్నారు. హై నెట్ వర్త్ కలిగిన వారు, ప్రవాసీయులు, వ్యాపారవేత్తలు, ఈ తరహా ప్రాజెక్టులను పెట్టుబడి మార్గాలు భావించడంతో క్రమంగా లగ్జరీ గృహాలు పెరగడానికి కారణం అవుతుందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో గ్రేడ్-ఏ డెవలపర్లు ఆల్ట్రా లగ్జరీ ప్రాజెక్టులను మాత్రమే చేపడుతూ... మార్కెట్లోకి తీసుకు వస్తున్నారు.

**విల్లా క్రేజ్...**

హైదరాబాద్ నగరంలో ఇప్పటికీ విల్లా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. నిత్యం ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ విల్లా ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతూనే ఉంది. బడా డెవలపర్ల తరహాలో సాధారణ బిల్డర్లు కూడా జాయింట్ వెంచర్లుగా ఈ తరహా ప్రాజెక్టులను చేపడుతున్నారు. దీనికి తోడు నగరంలో ఒకప్పుడు అపార్టుమెంట్లలో నివాసం ఉన్నవారు కూడా లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలకు మారే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో విల్లా ప్రాజెక్టుల తరహాలో... ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ విల్లా ప్రాజెక్టులను చేపడుతున్నారు. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం కొంత మేర తగ్గిన... నగర శివారుల్లో పదుల సంఖ్యలో ఆల్ట్రా లగ్జరీ విల్లా ప్రాజెక్టుల నిర్మాణం జోరుగా సాగుతున్నాయి. 2024లో హైదరాబాద్ కేంద్రంగా రెసిడెన్షియల్ సెగ్మెంట్ స్థిరంగానే సాగుతోందని నివేదిక వెల్లడించింది. అపార్ట్‌మెంట్లు, ప్లాట్లు, విల్లాలు సహా 75,512 నివాస లావాదేవీలు నమోదయ్యాయి. ఇది 2023లో నమోదైన 74,495 లావాదేవీల కంటే కొంచెం ఎక్కువ. నమోదైన గృహ అమ్మకాల విలువ గత సంవత్సరంతో పోలిస్తే 13 శాతం పెరిగి `45,190 కోట్లకు చేరుకుందని స్క్వేర్ యార్డ్స్ నివేదిక తెలిపింది. మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ ఐటీ దిగ్గజాలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడంతో నగరం యొక్క ఆకర్షణ పెరుగుతూనే ఉంది, ప్రపంచ పటంలో దాని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది. స్థానిక కొనుగోలుదారులు, ప్రొఫెషనల్ వృత్తిదారుల నుంచి కొనుగోలు ఎక్కువగా నమోదు అవుతుండగా... ఇందులో హైరేంజ్ మోడ్రన్ విల్లాలకు భారీ డిమాండ్ ఉందని వ్యాఖ్యానించింది. ఫోర్త్ సిటీ నిర్మాణం, అదనంగా 24 మునిసిపాలిటీల విలీనం, రీజనల్ రింగు రోడ్డు వరకు మౌలిక వసతుల కల్పనతో దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
09.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# కేసీఆర్‌ను కలిశారు.. ఓడారు..!

తరువాయి భాగం: మామూలుగా లేదుగా, అంత అస్సాం.. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాకరే' అంటూ సెటైర్లు వేస్తున్నారు. వారికి కేసీఆర్ గతంలో పుష్పగుచ్ఛం అందించిన ఫోటోలు షేర్ చేస్తున్నారు. మీ కుటుంబం వల్ల నేడు ఆప్ పార్టీ అతి దారుణంగా ఓడిపోవాల్సి వచ్చిందని కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర విమర్శలు చేశాయి.ఇక, ఢిల్లీలో కాంగ్రెస్ మరోసారి సున్నా సీట్లు గెలిచిందని, ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు ఇచ్చారని, మన తెలంగాణ మేస్త్రీ లెగ్గు మహిమ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు కౌంటర్ ట్వీట్స్ వేస్తున్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో దగ్గరుండి సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేశారని, ఈ మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిందని, కాంగ్రెస్ పార్టీకి ఐరన్ లెగ్ తరహాలో రేవంత్ రెడ్డి మారాడని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన బిజెపి

**తొర్రూరు, విశాలభారతి:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిచిన సందర్భంగా తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద పాటకులు కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తొర్రూరు అర్బన్ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తర్వాత ఈ రోజు అధికారం చేపట్టడం చాలా సంతోషం కలిగించే అంశంగా చెప్పవచ్చు అని అన్నారు. ఇంతటి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లోజిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు కాగు నవీన్,ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు శీలం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# కాసాని నారాయణ పార్థివదేహానికి నివాళుల ర్పించిన కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పల, విశాలభారతి:**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాసాని నారాయణ నిన్న సాయంత్రం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు పులిగిళ్ళ వెంకన్న యాదవ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, మండల నాయకులు,జక్కుల గంగ రాజు,రెడ్డిరాజుల రమేష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**దేవరుప్పల, విశాలభారతి:**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆద్వర్యంలో దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దేవరుప్పులమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల నాయకత్వాన్ని బలపరచాలని,కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం కృష్ణ బీసీ, ఎస్టీ, మహిళా సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ , భూక్య. సజ్జన్, బోగాల మాలతి, బోనగిరి యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.



# యువతను చైతన్యవంతం చేస్తాం

**శాలిగౌరారం, విశాలభారతి :**

సే టూ నో డ్రగ్స్ అనే ప్రచారంతో కూడిన క్యాలెండర్ ను డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బట్ట సైదులు ఆధ్వర్యంలో శాలిగౌరారం డివైఎఫ్ఐ మండల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ గా గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డివైఎఫ్ఐ గా కృషి చేస్తామన్నారు.దానిలో భాగంగానే సే నో టూ డ్రగ్స్ నినాదంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాలెండర్ రూపొందించి యువత ను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందరికి విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే గంజాయి, డ్రగ్స్ అరికట్టి యువతను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గంట మల్లేష్ , డివైఎఫ్ఐ మాజీ నాయకులు చలకాని మల్లయ్య, నాయకులు కుమార్ జగన్ ,జేరిపోతుల శీను, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై రెడ్డి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. స్థానిక మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణంలో తరాల నుండి



అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు.గ్రామాల్లో వరుసలతో పెట్టి పిలుచుకునే సంప్రదాయ రెడ్డి లకు ఉంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, యానాల రాజశేఖర్ రెడ్డి, పిసాటి రవికాంత్ రెడ్డి, బోరిం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# టోల్ గేట్ యాజమాన్యం పాత నిబంధనలే పాటించాలి

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను డిమాండ్

**నేరేడుచర్ల విశాలభారతి:**

మండల కేంద్రంలోని చిల్లేపల్లి టోల్గేట్ లో గత నిబంధనలే పాటించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల పట్టణ, మరియు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ గతంలో టోల్గేట్ వారు 20 కిలో మీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు అదే నిబంధనలు పాటించాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్, పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, వివేక్,జయంత్,నక్క వెంకట్, ఎస్కే సైదా ఉన్నారు.



విశాలభారతి డిజిటల్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ వ్యాపారవేత్త కొంపెల్లి పెద్దమల్లారెడ్డి శనివారం ఆయన ఆఫీస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రారంభించిన అనతి కాలంలోనే డిజిటల్ రంగంలో విశాలభారతి ప్రత్యేక స్థానం సొంతం చేసుకుందని అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్..

- ఫైళ్లు, రికార్డులు భద్రపరచాలి
- లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు
- గేటుకు తాళం వేసిన అధికారులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దాదాపు 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కమల దళం చేతికి చిక్కింది. వరుసగా రెండు సార్లు అధికారం అనుభవించిన ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం దిశగా సాగుతోంది. ఆప్ అధినేత అయిన అరవింద్ కేజ్రివాల్ కూడా తన నిజయోజకవర్గంలో ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సచివాలయ ఉద్యోగులకు లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో ఢిల్లీ సెక్రటేరియట్‌ను సీజ్ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్, రికార్డు, హార్డ్ డ్రైవ్ బయటకు వెళ్లకూడదని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. పదేళ్లుగా ఢిల్లీలో అధికారం చెలాయించిన ఆప్‌పై బీజేపీ కొన్నేళ్లుగా అవినీతి ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశపెడతామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలను జారీ చేశారు. గత ప్రభుత్వానికి సంబంధించి ఒక్క ఫైల్ కూడా బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. గతంలో పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి. ఢిల్లీలో అలా జరగకూడదని బీజేపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నోటీస్ జారీ చేశారు. 'ఎటువంటి ఫైల్స్, డాకుమెంట్స్, కంప్యూటర్ హార్డ్ వేర్ లాంటివి ఢిల్లీ సెక్రటేరియట్ కాంప్లెక్స్ నుంచి బయటికి తీసుకెళ్లడానికి అనుమతి లేదు.

# మల్లన్నసాగర్ నిర్వాసితులకు పరిహారం ఇప్పించండి

- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన నిరాహార దీక్ష చేసింది రాజకీయ మేనా అని లేఖలో హరీష్‌రావు ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులు పూర్తిచేశామని.. మిగిలిన 10 శాతం పనులతో పాటు అక్కడక్కడ మిగిలిపోయినవారికి, కోర్టు తీర్పుల ద్వారా పరిహారం రావాల్సిన వారికి వెంటనే చెల్లించాలని హరీష్‌డిమాండ్ చేశారు. ఏడాది కాలంగా మల్లన్నసాగర్ నిర్వాసితులు ఎదురుచూస్తున్నారంటూ భారీ బహిరంగ లేఖ రాశారు.

"సిద్దిపేట జిల్లాలో నిర్మించిన శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటానని ఆనాడు మీరు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిరాహారదీక్ష చేపట్టారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్నందున ఆ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీపై ఉందని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల నిర్మాణం, ఇంటి స్థలాలు, మౌళిక సౌకర్యాలను కల్పించడం జరిగింది. మిగిలిన 10 శాతం సమస్యలు గత ఏడాది కాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. నిరాహార దీక్ష చేసిన మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిర్వాసితులు మీపైనే ఆశలు పెట్టుకున్నారని.. పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటుగా మరింత మెరుగైన సౌకర్యాలు, మెరుగైన పరిహారాన్ని అందిస్తారని ఎదురుచూస్తున్నారు. అందుకే నిర్వాసితుల తరపున వారి సమస్యలను మీ దృష్టికి తెస్తున్నాను. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 2013 భూసేకరణ చట్టంతో నిర్వాసితులకు 121 గజాల ఇంటి స్థలం, ఒక లక్షా 25 వేల రూపాయలు మాత్రమే అందించాలనే నిబంధన ఉంది.

# మెరుపు వేగంతో ఢిల్లీ అభివృద్ధి

- ఢిల్లీలో గెలుపుపై ప్రధాని నరేంద్ర మోడీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



శ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ గెలుపును చరిత్రాత్మక విజయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివర్ణించారు. ఎప్పటిలాగే ఆమ్ ఆద్మీ పార్టీని 'ఆప్‌దా' (ముప్పు)గా పేర్కొన్నారు. ఇప్పుడు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెట్టించిన వేగంతో దిల్లీలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. యమునా నదిని శుద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడతామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం, పర్యావరణ కాలుష్యం వంటి పురపాలన సంబంధ సమస్యలను పరిష్కరించి ఢిల్లీని భవిష్య నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎంత సమయం పట్టినా, ఎంత శక్తిని వెచ్చించాల్సి వచ్చినా యమునా నదికి సేవ చేయడానికి తాను అన్ని ప్రయత్నాలూ చేస్తానని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా దిల్లీ, దాని చుట్టూ ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్ రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని, ఇది రాజధాని ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని మోదీ వ్యాఖ్యానించారు.

ఆలయాల చుట్టూ తిరుగుతూ బీజేపీ ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి కాంగ్రెస్ విఫల యత్నం చేసిందని, చివరకు ఆ ప్రయత్నాన్ని విరమించుకుందని నరేంద్రమోదీ అన్నారు. "ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీకి దిగారు. వాళ్లు కాంగ్రెస్‌ను ఓడించగలిగినా ఆప్‌ను గెలిపించలేకపోయారు. కాంగ్రెస్ తాను మునుగుతూ తన మిత్రపక్షాలనూ ముంచుతోంది. అవినీతి వ్యతిరేక ఆందోళన నుంచి పుట్టుకొచ్చిన ఆప్ అత్యంత అవినీతికర పార్టీగా మారింది. ఆప్ ప్రభుత్వ పనితీరుపై కాగ్ నివేదికను అసెంబ్లీ తొలి భేటీలోనే పెడతామని హామీ ఇస్తున్నా"నన్నారు. "ఢిల్లీ సర్వతోముఖాభివృద్ధికి మాదీ గ్యారంటీ" అని అంతకుముందు ఎక్స్ పోస్టులో ప్రధాని పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
09.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఘనంగా బొల్క సైదులు యాదవ్ జన్మదిన వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:**

మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ జన్మదిన వేడుకలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ , తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు ,మూడ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూళ్ల టిఎమ్ఎస్ టిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా చిత్తలూరి సత్యనారాయణ

**శాలిగౌరారం, విశాలభారతి:**



ప్రభుత్వ మోడల్ స్కూళ్ల టి ఎస్ ఎమ్ఎస్ టీఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీలో శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్లో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ టి ఎస్ఎమ్ ఎస్టీ ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు, కేతేపల్లి శ్రీనివాస్, కృష్ణయ్య, ఆంజనేయులు తదితర ఉపాధ్యాయులు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హత్య కేసు నమోదు చేయాలి

- రాహుల్ గాంధీ మెప్పుకోసమే బిసి జనాభాను తగ్గించారు
- సూర్యాపేట నుంచి బీసీల ఉద్యమాన్ని మొదలు పెడతాం

**సూర్యాపేట,విశాలభారతి:**



రాహుల్ గాంధీ మెప్పుకోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి బిసి జనాభాను తగ్గించి రాష్ట్రంలో 40 లక్షల మంది బీసీలను హత్య చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపై హత్యా కేసు నమోదు చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట కిషోర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో మున్నూరు కాపు సీనియర్ నాయకులతో పాటు బీసీ సంఘాల నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో నిర్వహించిన సమగ్ర కులగనన సర్వేలో మున్నూరు కాపులు 25 లక్షల మంది ఉంటే ప్రస్తుతం 13 లక్షల మందిని చూపించడం అన్యాయం అన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా సామాజికంగా ఎదుగుతున్నారని చట్టసభల్లో సీట్లు అడుగుతారని బిసి కులాలను తగ్గించి చెప్పడం దుర్మార్గమన్నారు. మూడు శాతం ఉన్న ఓసీలను 10 శాతానికి పెంచిన ఈ సమగ్ర కులగనన సర్వే తప్పుల తడక అన్నారు. త్వరలోనే బీసీలు బీసీ ఉపకులాలు అంత కలసి జేఏసీగా ఏర్పడి బీసీల వాటర్ పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాహుల్ గాంధీ మెప్పు కోసం తప్పులతడకగా కులగనన చేశారు తప్ప బీసీలపై ప్రేమతో కాదన్నారు. బీసీల జనాభాను తగ్గించామని ఈ సర్వే తప్పని ప్రభుత్వం ఒప్పుకొని మళ్ళీ సర్వేను చేయాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో సూర్యాపేట నుంచే బీసీల ఉద్యమాన్ని మొదలుపెట్టి రాజ్యాంగబద్ధంగా మా వాటాను మేము సాధించుకుంటామన్నారు. కొందరు బీసీ నాయకులు ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు వత్తుతూ బీసీలకు అన్యాయం జరుగుతున్న ప్రశ్నించడం లేదన్నారు. మున్నూరు కాపుల సభ్యత్వాలే 18 లక్షలు ఉంటే 13 లక్షల 60వేల జనాభా ఎలా ఉంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మా మున్నూరు కాపు కులగనన మేమే చేపట్టి వెబ్సైట్లో పెడతామని అలాగే ఇతర కులాలు కూడా తమ కులగనన చేపట్టి వెబ్సైట్లో పెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ప్రభుత్వం మన మాట వినే పరిస్థితిలో లేదు కాబట్టి బీసీలమంతా ఐక్యమై ప్రభుత్వం మెడలో వంచి మనకు దక్కాల్సిన వాటాను దక్కించుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు నల్లగుంట్ల అయోధ్య, దేగల జనార్ధన్, దంతాల రాంబాబు, సముద్రాల మనోహర్, గోనె సందీప్, కడియం శ్రీను, గోనె సతీష్, దంతాల వెంకటేశ్వర్లు, గోనే అశోక్, దంతాల కొండల్ ఉన్నారు.

## జాతీయ రహదారిపై ఇంధన చోరీ

- పనిచేయని నిఘా నేత్రాలు

**నర్సింహులుపేట, విశాలభారతి:**



మండలంలోని పెద్ద నాగారం స్టేజి గోపా తండ శివారు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపాన ఖమ్మం టు వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై రామగుండం నుండి ఖమ్మం కు డెస్ట్ అన్లోడ్ చేసి వస్తు డ్రైవర్ అలసటకు గురికావడంతో అర్ధరాత్రి 12 గంటల సమయాన రోడ్డుకు సమీపాన సమీపాన పార్కింగ్ ప్రదేశంలో పెట్టి నిద్రపోవడం జరిగింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు లేచి వాహనము చూసుకోగా సుమారు 300 నుంచి 350 లీటర్ల వరకు డీజిల్ దొంగలించడం జరిగిందని గ్రహించడంతో దీని విలువ సుమారు 35 నుండి 40 వేల ఉంటుందని లారీ డ్రైవర్ నరసింహులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## భద్రకాళి అమ్మవారి దేవాలయంలో బోనాల పండుగ

**నర్సింహులు పేట, విశాలభారతి:**

మండలంలోని గొప తండ గ్రామపంచాయతీలో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్నికీ ముందు గ్రామంలో భారీ ఎత్తున భక్తులు కురువి పుణ్యక్షేత్రం లోని భద్రకాళి అమ్మవారికి పిల్లాపాపలతో ఆరోగ్యంగా ఐశ్వర్యంతో ఆర్థికంగా పాడిపంటలు శుభలాగంగా పొందాలని బోనాలు సమర్పించడం జరుగుతుంది. ఈ ఎట కూడా గిరిజన సంప్రదాయంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగలో భారీ ఎత్తున భక్తులు గ్రామస్తులు కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతంగా చేసుకున్నారు.



## దేవరుప్పులలో బీజేపీ విజయోత్సవ సంబరాలు

**దేవరుప్పల, విశాలభారతి:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా, బిజెపి దేవరప్పుల మండల అధ్యక్షులు పెద్దగౌని రాజు ఆధ్వర్యంలో దేవరుప్పుల చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ విజయం మోడీ అభివృద్ధి పాలనకు నిదర్శనం ఆమ్ ఆద్మీ పార్టీ మరియు కాంగ్రెస్ అవినీతి అసమర్థత పాలన వల్ల ఢిల్లీ ప్రజలు ఈ రెండు పార్టీలను ఓడించారని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ , జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ , ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన గుంటి అజయ్ , మండల సీనియర్ నాయకులు, గోలి ఉప్పల్ రెడ్డి, మడికొండ మహేష్ , ఇల్లేందులు భాస్కర్ మడికొండ మహేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాల్సిందే

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

**పినపాక, విశాల భారతి :**

పినపాక మండలంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో మోసాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న వాటిని అరికట్టడంతో అధికార యంత్రాంగం విఫలం అవుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆరోపించారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బంకుల్లో తనిఖీలు తూతూమంత్రంగానే కొనసాగుతున్నాయని ఇదే అదునుగా భావించిన కొందరు బంక్ నిర్వాహకులు అధికారులతో ఒప్పందాలు చేసుకొని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఈ బంకులను విధిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల యూత్ ప్రెసిడెంట్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కోడి రెక్కల సాయి కుమార్, కొప్పుల వర్మ, రాజమళ్ళ సాంబా తదితరులు పాల్గొన్నారు.



## పేరూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏఎస్పీ

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి పేరూరు పోలీస్ స్టేషన్ ఏటూరునాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ , వెంకటాపురం సిఐ బండారి కుమార్ సందర్శించి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డ్స్ పరిశీలించారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో పాటిస్తున్న 5S ఇంప్లిమెంటేషన్ ఎప్పుడు ఇలాగే కొనసాగించాలని సూచించారు., పోలీస్ స్టేషన్ మొత్తం పరిసరాలు, సిఆర్పిఎఫ్ క్యాంపు లోని అన్ని గార్డులను తనిఖీ చేసి తగు జాగ్రత్తల తీసుకోవాలని ఆదేశించారు. సిఆర్పిఎఫ్ డిఎస్పి సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం పోలీస్ స్టేషన్ లో కొత్తగా నిర్మిస్తున్న సెక్యూరిటీ పెన్సింగ్ గురించి తగు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ కు, సిబ్బందికి, గంజాయి, గుడుంబా, కోడిపందాలు, పేకాట అటవీ జంతువుల వేట గురించి కరంటు తీగలు పెట్టె వారిని ఉపేక్షించరాదని వారి పైన కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పేరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

- ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు

**నూతనకల్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ నీటిని అధికంగా విడుదల చేసి చివరి ఆయకట్ట వరకు నిరంధించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలనిఐ ఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. నూతనకల్ మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేల కొద్ది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిద్దామంటే కాలువ నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి రైతులు అప్పుల కుప్పలో కురుకుపోయార అన్నారు. ఎస్సారెస్పీ కాలువ నీరు ద్వారా వేలాది ఎకరాల భూములు వరినట్లు వేశారని ఆ వరి నాట్లు పూర్తయిన నాటి నుండి ప్రభుత్వం నిబంధన ప్రకారం వారం విడిచి వారం పోంటెలు పెట్టిన కూడా నీరు రావడం లేదు దీనితో పంట పొలాలు ఎండి పశువులు, గోర్లు మేపుతున్న పరిస్థితి రైతుకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బోలగాని రమేష్, బాణాల వెంకటరెడ్డి, ఉప్పల సైదులు,పంతం శీను, బోలగాని ఉప్పలయ్య, కూసు పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**దేవరుప్పల, విశాలభారతి:**

మాధాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా,విద్యాధికారులుగా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాద్యాయులుగా 10వ తరగతి విద్యార్థిని దొంటిక శృతి పాఠశాల నిర్వహణను చేపట్టగా, సుంకరి దుర్గా ప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా పాఠశాలను పర్యవేక్షించి ప్రధానోపాద్యాయులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ హడావిడి చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా కందుకూరి సుశాంత్ పిల్లల చేత ఆటలాడిస్తూ, క్రమశిక్షణను పర్యవేక్షించగా గణిత ఉపాధ్యాయురాలిగా గుర్రం దీక్షిత, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా భూక్య వైష్ణవి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా ధరావత్ రాధిక, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా శ్రీమంతోజు శివ సాయి, తెలుగు ఉపాధ్యాయునిగా ధరావత్ శ్రీకాంత్, హిందీ ఉపాధ్యాయురాలిగా ధరావత్ మాధురి, ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా లకావత్ జశ్వంత్ నిమగ్నమై పాత్ర పోషణ చేశారు.



## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన విప్లవ్ గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని ఎనగంటి తండా గ్రామ స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా బత్తుల విప్లవ గౌడ్, ఇప్పటి వెంకటేష్ నియమితులైన సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఎనగంటి తండా గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించడం జరిగింది. వాటిలోని ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుని ,అలాగే పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహార ఇస్తున్నారా లేదా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నాడు.తధాంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి రవి గౌడ్, మలిగే మల్లేష్, ఎనగంటి తండా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారుల సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం

- నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పొగరి సంజీవ్

**ఆర్మూర్,విశాలభారతి.**



ఫిబ్రవరి నెల పదకొండవ తారీఖున నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ పన్నెండవ వార్షికోత్సవం సందర్భంగా కళాకారుల ఆత్మీయసమ్మేళనానికి నిజామాబాద్ కళాకారులు భారీగా తరలి రావాలని టీఏస్కేఎస్ జిల్లా అధ్యక్షులు పొగరి సంజీవ్ కళాకారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖ మంత్రుల తో పాటు సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భరతనాట్యం, కూచిపూడి, ఒగ్గుడోలు, దీంసా, గుస్సాడి నృత్యాలతో పాటుగా ప్రాచీన కళలైన చిందు, యాక్షగానం కళా రూపాలను ప్రదర్శించనున్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఔత్సహిక కళాకారులు పాల్గొని తమ ప్రదర్శనను ఇచ్చి మన జిల్లా ఖ్యాతికి తోడ్పడాల్సిందిగా కోరారు.పాల్గొన్న కళాకారులకి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని, ఆట, పాట, మాట, పద్యం, రంగాలను గుర్తిస్తూ కవులను కూడా వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నామని. కవులు, కళాకారులు తప్పకుండ పాల్గొని కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

## బింగి శాంతమ్మ భౌతిక దేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:**



దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు బింగి శ్రీనివాస్ తల్లి బింగి శాంతమ్మ మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి శాంతమ్మ భౌతిక దేహన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి,పాలకుర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.





## ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గం అభివృద్ధి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు,విశాలభారతి :**

కడ్తాల మండల కేంద్రంలోని పలు కాలనీలలో సిఆర్ఆర్ ఫండ్ మరియు సీడీఎఫ్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించబడిన 35 లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించిన అనంతరం శ్రీశ్రీ చెన్న కేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రారంభ ఉత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. సందర్భంగా మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ యొక్క వార్షిక ఉత్సవాలను భక్తి భావంతో జరుపుకోవాలన్నారు.అమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో అభివృద్ధి పనులపై వివిధ శాఖల ఆధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.మున్సిపాలిటీలోని రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్బీ, పంచాయతీరాజ్, మండల పరిషత్అధికారులతో వేర్వేరుగా అభివృద్ధి కార్యక్రమాలపైచర్చించారు. అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఆ దిశగా స్థానిక నాయకులతో కలిసి తాను శాయశక్తుల కృషి చేస్తున్నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో గ్రామాలు క్రమ క్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, మండల అధ్యక్షులు జగన్, బిచ్చ నాయక్, బ్లాక్ అధ్యక్షులు యాట నరసింహ, మున్సిపాలిటీ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు



## కిసాన్ మేళాలో ముల్కనూర్ సొసైటీ రైతులు

- రైతు సమాజానికి ప్రయోజనం
- గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

ఫిబ్రవరి 8 వ, తేదీన హైదరాబాద్ హైటెక్ సిటీలో కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ మేళాలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం రైతు సభ్యులు వివిధ గ్రామాల నుండి పాల్గొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధిని నడిపించడంలో రైతుల పాత్రను ఈ మేళా హైలైట్ చేసింది. రైతు సమాజానికి ప్రయోజనం చేకూర్చే విజయవంతమైన కిసాన్ మేళాను నిర్వహించినందుకు నిర్వాహకులను ప్రశంసించారు. ఇందులో వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని, వ్యవసాయంలో పురోగతి సాధించాలని ముల్కనూర్ సొసైటీ వ్యవసాయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుడికందుల శంకరయ్య, రఘునాయకుల బుచ్చిరెడ్డి, జిమ్మల రవీందర్ రెడ్డి, వోలాద్రి లక్ష్మారెడ్డి, ఎలబోయిన రాజు, మోహన్, రేణ ప్రవీణ్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, మాజీ డైరెక్టర్ గద్ద ఐలయ్య, అప్పని కొమురెల్లి, కంచర్ల రాజు, దివాకర్ రెడ్డి తదితర రైతులు, వ్యవసాయ అధికారులు స్వామిరావు, సాయి కృష్ణ, సాయికిరణ్ పాల్గొన్నారు.




## తెలంగాణలో ఏబిఏపి బలోపేతానికి సభ్యులు కృషి చేయాలి

**సూర్యాపేట,విశాలభారతి:**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ను తెలంగాణా రాష్ట్రంలో ని అన్ని జిల్లాలో సంస్థ ను విస్తరించి బలోపేతం చేయాలనీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మా ప్రచార సభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ కో ఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు లు అన్నారు. శనివారం సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రంగు ముత్యం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ధర్మ ప్రచార సభ ను అన్ని జిల్లాలో శాఖ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సంస్థ ద్వారా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం లోని శుభరిమల దేవస్థానం బోర్డు తో చర్చలు జరుపుతూ భక్తులకు జరిగే ఇబ్బందులను వారికీ వివరిస్తూ పరిష్కారం అయేలా చూస్తున్నామన్నారు. శబరిమల దగ్గర మండల పూజ, మకరవిల్క్ సందర్భంలోనే కాకుండా ప్రతినెలా ఐదు రోజులు అన్నదానం నిర్వహిస్తున్న మని తెలిపారు. ఇట్టి కార్యక్రమంనకు భక్తులు అన్ని విధాలా సహకారం అందించాలని కోరారు. శబరిమల వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసేలా ఏ బి ఏ పి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కర్కా సిద్దు, కోశాధికారి మూడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగాధర్ స్వామి, కమిటీ సభ్యులు బి భాస్కరా చారి, మాధప్ప, ఇస్లావత్ నగేష్,రాము ,డి భాస్కర్, సాగర్, గురవయ్య జిల్లాకమిటి సభ్యులు సుంకాని శ్రీనివాస్, రాఘవ శెట్టి పులుసు యల్లేష్, మొరిశెట్టి సత్యనారాయణ, తన్నీర్ వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష లో సేవచేస్తూన్న వారిని ఘనంగా సన్మానించారు.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం

- సంబరాలు చేసుకున్న ఎల్కతుర్తి మండల బిజెపి శ్రేణులు

**విశాలభారతి,ఎల్కతుర్తి :**

మండల కేంద్రంలోని చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ అఖండ విజయం, ఢిల్లీ ఫలితాలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. మోదీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం అని, ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం శుభపరిణామం అన్నారు. ఈ సంబరాలలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**ఆమనగల్లు,విశాలభారతి :**

ఆమనగల్లులోనీ బాయ్స్ హైస్కూల్లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ నిర్వహించారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ ను ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని టీములకు టీ షార్ట్స్ దాత వగ్గు మహేష్. షీల్డ్స్ దాత ఏనుమల్ల రమేష్ . మొదటి బహుమతి దాతలు పాపిశెట్టి రాము, పవన్ కుమార్ద్వితీయ బహుమతి కోరే మహేందర్.ఆర్గనైజర్లు లండం జగన్, మనోహర్ రెడ్డి, రాజు, కోరే రవి, చాంద్ పాషా, సురేష్, పవన్, గుజ్జరి గోపి, చలీ చీమల సందీప్, ఎంఈఓ పాండు, ఉపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

**నేరేడుచర్ల విశాలభారతి:**

నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్,సైదులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల & రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు , మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య, మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరు ప్రకాష్ లు మాట్లాడుతూ... గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వర్గీకరించేందుకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించినందుకు వారికి మా జాతి తరపున పాదాభివందనాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. మాదిగలకు న్యాయం చేస్తూ వర్గీకరణ బాధ్యతలు మోస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి కి,ఈ సందర్భంగా జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్,సిద్ధపంగ సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన సదస్సు

**బాల్కొండ,విశాలభారతి:**

వేల్పూర్ మండలంలోని విత్తన ధృవీకరణ కార్యాలయంలో నిజామాబాద్ డివిజన్ అధికారులు విత్తన,సేంద్రియ ధృవీకరణపై రైతులకు,విత్తనోత్పత్తిదారుకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వివిధ పంటల విత్తనోత్పత్తిలో పాటించవలసిన మెలకువలను వివరించడంతో పాటు, ధృవీకరించబడిన విత్తనాల వినియోగం ద్వారా అధిక దిగుబడిని పొందాలని సూచించారు.అనంతరం వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విత్తన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ రొక్కం మురళిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు,విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు ,విత్తన ధృవీకరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన ముత్యాల సునీల్

**బాల్కొండ,విశాలభారతి:**

బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పులెంటి పేరయ్య గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆయన వైద్య ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు.ఆ ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు అందజేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 09.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## మహాశివరాత్రి పండుగకు చేసే ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని ఉన్న పురాతనమైన శివాలయంను సందర్శిస్తూ వీరన్నగుట్ట పై పాదయాత్రగా చుట్టూ ఉన్న పరిసరాలను శివరాత్రి పర్వదిన వేల సంఖ్యలో దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులుతో కలసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన దేవాలయ స్థలములను మనం అందరం కలిసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి దేవాదాయ శాఖ నుండి వస్తున్న నిధులతో మరియు చుట్టుపక్కల ఉన్న కాలనీ వారి ధన, వస్తువు మరియు ఇతర సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్దామని అన్నారు.అదేవిధంగా అందరం తమ వంతు సహాయంతో ముందుకు వచ్చి కలిసి మెలిసి ముందుకు వెళ్తూ ప్రాచీనమైన ఆలయాన్ని మన ప్రాంతంలో ఉన్న ఆలయాన్ని ఇంకా అద్భుతంగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లవచ్చని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వీరన్న గుట్ట శివాలయం నిర్వాహకులు శివ దీక్షా స్వాములు, స్వాతి రెసిడెన్సి, అంజలి రెసిడెన్సీ,శ్రీ షిరిడి సాయి కాలనీ, శివం హిల్స్ కాలనీ, పవనగిరి కాలనీ, చండేశ్వరి కాలనీ,లక్ష్మి భవాని కాలనీ, మరియు ఇతర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విశాలభారతి దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన పొంగులేటి

**కాప్రా, విశాలభారతి:**

జర్నలిజంలో కొత్త ఒరవడి సృష్టిస్తూ అశేష ప్రజానీకం ఆదరణ పొందిన దినపత్రిక విశాలభారతి క్యాలెండర్ ను శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు రాజకీయ పల్లిలంకు లొంగకుండా ప్రజల పక్షం వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా రిపోర్టర్ జయరాజ్.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయండి
- నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవండి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**




ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్థానిక సంస్థల ఎనికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు కాలేని అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు . ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటూ అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసుల అండదండలతో కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ పి.కృపేష్, మాజీ వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగిడి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నట్టు జగదీష్, పీఏసిఎస్ చైర్మన్లు మహేందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి, నాయకులు మంద సురేష్, మాజీ ఎంపీటీసీలు జ్యోతి, శ్రీశైలం, మాజీ సర్పంచులు యాదగిరి, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
- తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, నార్సింగ్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ వెంట నర్సింగ్ మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.



## 'వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన'

- 'మునగనూరులో అంగరంగ వైభవంగా కార్యక్రమం'
- 'అర్చకులు, వేదపండితుల సమక్షంలో పూజలు'
- 'దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే రంగారెడ్డి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరులోని గుట్టపై పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. వేదపండితుల నిర్ణయించిన ముహూర్తం శనివారం వేకువజామున 4.28కి మల్‌రెడ్డి రంగారెడ్డి కుటుంబసభ్యులు, ప్రజల మధ్య శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య, మంగళవాయిద్యాలు, భక్తుల ఉత్సాహపూరిత వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం ద్వారా ఆ దేవదేవుడి ఆశీస్సులతో సమాజానికి, ప్రజలకు శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, భువనగిరిలోని స్వర్ణగిరి టెంపుల్ మాదిరిగా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు అభిషేక్ రెడ్డి, సీనియర్ నాయకులు బొక్క భీంరెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కొశికె ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, తాళ్లపల్లి మోహన్‌గుప్తా, కాకుమాను సునీల్, కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), వాసు, డా.రాగ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కాప్రా, విశాలభారతి:**

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయ్ లింగారావ్ వర్కి ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు చారి రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయ్ లింగారావ్ వర్కి ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు చారి రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయ్ లింగారావ్ వర్కి ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు చారి రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి డబ్ల్యూజేఐ కృషి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్
- సిరిసిల్లలో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**సిరిసిల్ల,విశాలభారతి:**

పత్రికారంగం ఎంతగానో విస్తరించినప్పటికీ, గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేకుండా పోయిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ఆయన ప్రారంభించారు.టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కోశాధికారి గంగు సతీష్, సంయుక్త కార్యదర్శి దీకొండ అశోక్, కార్యవర్గ సభ్యుడు సిద్ధోజు ప్రశాంత్ లు ఆ యూనియన్ లో తమ పదవులకు రాజీనామా చేసి రావికంటి శ్రీనివాస్ సమక్షంలో డబ్ల్యూజేఐ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒకటి రెండు ప్రధాన దినపత్రికలు మినహాయిస్తే, మెజారిటీ పత్రికలు గ్రామీణ జర్నలిస్టులకు లైన్ అకౌంట్లు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొని ఉందన్నారు. పనివేళలు, వేతనాలు లేని వ్యవస్థ జర్నలిజం రంగంలో కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను అటు ప్రభుత్వాలు, ఇటు యాజమాన్యాలు విస్మరించాయని ఆయన ఆరోపించారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం, యాజమాన్యాలపై ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై ఉందన్నారు. దురదృష్టవశాత్తు ఈ బాధ్యతను ఆయా సంఘాలు విస్మరించాయన్నారు. తాము గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు. క్రమశిక్షణ, విలువలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ నిబద్ధతతో పని చేస్తుందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివరాత్రి ప్రమోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్ల్యూజేఐకి జర్నలిస్టుల నుండి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో బొడ్డు పరుశరాములు, కటకం సంతోష్, కంకణాల శ్రీనివాస్,అల్లె రమేష్, నాయిని బాబు, రాపల్లి భాస్కర్, బుస్స రామనాథం, ఆకునూరి శంకర్, మడుపు మేఘనాథ రెడ్డి, భాస్కర్, దొంతుల రాజేశం పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

- ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని తిరుమల కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ స్లాబ్ నిర్మాణమునకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నిర్మాణానికి కావలసిన వసతులను ప్రభుత్వం నుండి రావలసిన నిధులను సమకూర్చేలా చూస్తానని అన్నారు. ఆలయ పనులను శక్తి వంచన లేకుండా ముందుండి నడిపిస్తున్న మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీను , కాలనీ అధ్యక్షులు దేవోజి నాయక్ ,ఆలయ కమిటీ అధ్యక్షులు కోళ్ల శ్రీనివాస్ , మరియు ఆలయ కమిటీ సభ్యులు, CI మహేష్ , వీరస్వామి, రమేష్ , యాదగిరి గౌడ్ , వెంకట్ గౌడ్ , పుల్లారావు , కృష్ణ , మల్లేశం మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## జోరుగా కేసీఆర్ క్రికెట్ క్రీడలు

- 17 న బహుమతులు ప్రధానం.

**విశాలభారతి,ఓయూ:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గత ఎనిమిది రోజుల నుండి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్ 14వ తేదీన జరగనున్నట్లు,ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ప్రశాంత్ పేర్కొన్నారు. విజేతలకు కెసిఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17 నా ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు చెప్పారు. మెదటి బాహుమతి 50.000 ,రెండవ బహుమతి 25.000 ఇవ్వ నున్నట్లు ప్రకటించిన నాగారం ప్రశాంత్ ఒక ప్రకటన లో తెలిపారు.ఇప్పటి వరకు పలు క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు.

# cinema updates

## లైలా సినిమా శాస్త్రవేత్తల కోసం కాదు..!



విశ్వక్ సేన్ హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో రూపొందిన 'లైలా' సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కి మంచి స్పందన దక్కింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ లేడీ గెటప్‌తో సినిమా స్థాయి మరో లెవల్‌కి వెళ్లినట్లు అయ్యింది. సాధారణంగా యంగ్ హీరోల లేడీ గెటప్ వేసుకునేందుకు వెనకాడుతారు. కానీ పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ లేడీ గెటప్ వేసుకోవడంతో ఆ తర్వాత పలువురు యంగ్ హీరోలు లేడీ గెటప్‌లో కనిపించేందుకు సిగ్గు పడటం లేదు. విశ్వక్ సేన్ సైతం సినిమా కోసం లేడీగా కనిపించబోతున్నాడు. లైలా సినిమాకు ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేయడంలో యూనిట్ సక్సెస్ అయ్యింది. ఈ సినిమా గురించి విశ్వక్ సేన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... ఈ సినిమాను తాము రూపొందించింది ఫిల్మ్ నగర్ శాస్త్రవేత్తల కోసం కాదని, వినోదాన్ని కోరుకునే ప్రేక్షకుల కోసం అంటూ చెప్పుకొచ్చాడు. ఆ మాటలతో విశ్వక్ సేన్ రివ్యూవర్స్‌కి పంచ్ ఇచ్చాడు. కొందరు సినిమా విడుదల తర్వాత లోతుగా విశ్లేషించి, రకరకాలుగా కామెంట్స్ చేసి, శాస్త్రవేత్తల మాదిరిగా లోపాలను కనిపెట్టే వారి కోసం కాకుండా ఈ సినిమాను వినోదాన్ని మాత్రమే కోరుకునే ప్రేక్షకుల కోసం అంటూ విశ్వక్ సేన్ చెప్పుకొచ్చాడు. తమ సినిమా ఒక మంచి వినోదాత్మక సినిమాగా నిలుస్తుందనే నమ్మకంను విశ్వక్ సేన్ వ్యక్తం చేశాడు. తాను చేసే ప్రతి సినిమాను ఒకే జోనర్‌లో ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు విభిన్నమైన సినిమాలతో తాను వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాను. గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు ఎలా ఉంటాయో అందరికి తెల్సిందే. తన గత చిత్రం మెకానిక్ రాకీ, ఈ సినిమాకు సైతం చాలా వైవిధ్యం ఉంటుంది. ప్రతి సినిమాను కొత్తగా చూపించాలని, కొత్తగా కనిపించాలనే ఉద్దేశంతోనే చేస్తానంటూ విశ్వక్ సేన్ చెప్పుకొచ్చాడు. సినిమా పోస్టర్ విడుదల చేసినప్పటి నుంచే ఇది ఒక మంచి కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ అని చెప్పే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నాడు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. విశ్వక్ సేన్ లేడీ గెటప్ కారణంగానే సినిమాకు ఎ సర్టిఫికెట్ వచ్చినట్లు తెలుస్తోంది. సినిమాలో అశ్లీలత ఉండదని విశ్వక్ సేన్ చెబుతున్నాడు. శృతి మించి ఏమీ చూపించలేదని ఆయన పేర్కొన్నాడు. అన్ని వర్గాల వారు చక్కగా కూర్చుని సినిమాను చూసి ఎంజాయ్ చేసే విధంగా 'లైలా' ఉంటుందని ఆయన హామీ ఇచ్చాడు. సోనూ ఎందుకు లైలాగా మారాడు, ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి అనేది సినిమా కథ. లేడీ గెటప్‌లో హీరోలు నటించిన సినిమాలు చాలా వరకు హిట్ అయ్యాయి. మరి ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుంది అనేది చూడాలి.

## దిశా పటానీ బిగ్ బ్లో..



బికినీ .. స్విమ్ సూట్.. డిజైనర్ శారీ.. ట్రెడిషనల్ లెహంగా.. ఇంకేవైనా.. దుస్తులు ఏవి? అనేది ముఖ్యం కాదు. వాటిని ప్రదర్శిస్తున్నది ఎవరు? అనేదే ముఖ్యం. కొందరు డ్రెస్ తొడిగితే ఆ డ్రెస్ కే అందం వస్తుంది. ఇదే కేటగిరీకి చెందుతుంది దిశా పటానీ. ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. మళ్ళీ ఒకసారి చూడదగ్గ క్షణం...! అంటూ ఎల్లే ఇండియా - ది ఎల్లే లిస్ట్ 2024 పేరుతో రిలీజ్ చేసిన ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు వాట్సాప్ లలో వైరల్ గా మారుతోందంటే దానిలో ఎంత ఎలివేషన్ కనిపిస్తోందో అర్థం చేసుకోవాలి. పటానీ ఎంపిక చేసుకున్న డిజైనర్ డ్రెస్ లో ఎంతో హా* గా కనిపిస్తోంది. ముఖ్యంగా తన అందాలను ఎలివేట్ చేయడంలో ఈ డ్రెస్ అద్భుతంగా సెట్టయిందని చెప్పాలి. కెరీర్ మ్యాటర్ కి వస్తే .. ఇటీవల కల్కి 2898 ఏడి చిత్రంలో కనిపించింది దిశా పటానీ. తదుపరి సీక్వెల్ లోను కనిపించనుంది. మరోవైపు వెల్ కం టు ది జంగిల్ లాంటి భారీ మల్టీస్టారర్ చిత్రంలోను దిశా నటిస్తోంది. ఇవేగాక, తన తదుపరి చిత్రాల గురించి అప్ డేట్ చెప్పాల్సి ఉంది.

## రకుల్ హాట్



అందాల రకుల్ ప్రీత్ సింగ్ ఇటీవల పూర్తిగా బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తోంది. `భారతీయుడు 2` తర్వాత సౌత్ లో ఈ భామ నటించిన సినిమాలేవీ లేవు. తదుపరి రకుల్ `మేరే హస్బెండ్ కి బివి` అనే హిందీ చిత్రంతో అభిమానుల ముందుకు వస్తోంది. అర్జున్ కపూర్, భూమి పెడ్నేకర్, రకుల్ ప్రీత్ సింగ్ ప్రధాన తారాగణంగా నటించిన ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంది. ట్రైలర్ లో ఆన్-పాయింట్ జోకులు, ముక్కోణ ప్రేమకథ ఆకట్టుకుంటున్నాయి. ట్రయాంగిల్ అనేది ఒక సర్కిల్ అని సందేశం ఇస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. అర్జున్ కపూర్- రకుల్ ప్రీత్ మధ్య కెమిస్ట్రీ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది.ప్రస్తుతం `మేరే హస్బెండ్ కి బివి` ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. తాజాగా రకుల్ షేర్ చేసిన డిజైనర్ ఫ్రాక్ లుక్ యూత్ లోకి దూసుకెళుతోంది. రకుల్ ఈ లుక్ లో సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. డిజైనర్ లాంగ్ ఫ్రాక్ లో రకుల్ రెబల్ లా కనిపించిందంటూ కొందరు ఫ్యాన్స్ పొగిడేస్తున్నారు. ఈ ఫోటోగ్రాఫ్ కి హాట్ హోతా హై అంటారా? అని క్యాప్షన్ ని ఇచ్చింది రకుల్. ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని రకుల్ భర్త జాకీ భగ్నానీ నిర్మించారు. నిర్మాత జాకీ భగ్నాని మాట్లాడుతూ.. ఈ సినిమా యువతరాన్ని ఆకట్టుకునే ఎలిమెంట్స్ తో ఆద్యంతం రక్తి కట్టిస్తుందని తెలిపారు. మేరే హస్బెండ్ కి బివి ఫిబ్రవరి 21న థియేటర్లలో విడుదలవుతుంది. రకుల్ తదుపరి భారతీయుడు 3లోను కనిపించే వీలుంది.

## నమ్మినవాళ్లే నన్ను వెన్నుపోటు పొడిచారు



దక్షిణాది పరిశ్రమలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గా తమన్ తనకంటూ ప్రత్యేక క్రేజ్, గుర్తింపు సంపాదించుకున్నాడు. ఎలాంటి జానర్ సినిమానైనా సరే తమన్ తన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఎలివేట్ చేస్తున్నాడు. మరీ ముఖ్యంగా కొన్ని మాస్ సినిమాలకు తమన్ ఇచ్చే రీరికార్డింగ్ సినిమా స్థాయిని అమాంతం పెంచేస్తుంది. ముఖ్యంగా నందమూరి బాలయ్య సినిమాలకు తమన్ నెక్స్ట్ లెవెల్ లో మ్యూజిక్‌ను, బీజీఎంను అందిస్తాడు. అందుకే తమన్ ను బాలయ్య ఫ్యాన్స్ ముద్దుగా నందమూరి తమన్ అని పిలుచుకుంటారు. వారిద్దరి కలయికలో ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీబ్లాక్ బస్టర్లే. రీసెంట్ గా డాకు మహారాజ్ సినిమాతో వారిద్దరూ కలిసి మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కెరీర్లో తానెన్నో విషయాలను నేర్చుకున్నానని, కొందరిని నమ్మి చాలా మోసపోయానని అన్నాడు. లైఫ్ లో ఏదొక టైమ్ లో మనం కొందర్ని గుడ్డిగా నమ్ముతామని, తాను కూడా అలానే నమ్మానని, కానీ తాను నమ్మిన వాళ్లే తనకు వెన్నుపోటు పొడిచారని తమన్ వెల్లడించాడు. తన గురించి తన ముందు బాగా మాట్లాడి, బయటకు వెళ్లి చాలా చెత్తగా మాట్లాడేవారని, కొందరిని నమ్మి డబ్బు కూడా చాలా పోగొట్టుకున్నట్టు తెలిపిన తమన్, లైఫ్ లో ఎదురైన ఒడిదుడుకుల వల్ల చాలా పాఠాలు నేర్చుకున్నట్టు చెప్పాడు. తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని, పని ఒత్తిడి ఎక్కువైనప్పుడు క్రికెట్ ఆడతానని తెలిపాడు. క్రికెట్ ఆడితే తాను అన్నీ మర్చిపోయి రిలాక్స్ అవుతానని, స్టార్ క్రికెటర్లు ఆడే గ్రౌండ్ లో ఆడాలని తనకు ఎప్పటినుంచో ఆశ ఉండేదని, కానీ అప్పట్లో అది కుదరలేదని చాలా బాధపడేవాడినని చెప్పిన తమన్, ఇప్పుడు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పుణ్యమా అనా ఆ ఆశ తీరిందని, గత ఐదేళ్లుగా తాను తెలుగు చిత్ర పరిశ్రమ తరపున ఆడే క్రికెట్ టీమ్ లో భాగమైనట్టు చెప్పుకొచ్చాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.